## ఇన్ఫోసిస్‌పై కాగ్నిజెంట్ దావా


న్యూఢిల్లీ, ఆగస్టు 24: దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్‌పై కాగ్నిజెంట్ గుర్రుమన్నది. వాణిజ్య రహస్యాలు బహిర్గతం చేసినందుకుగాను ఇన్ఫోసిస్‌పై అమెరికా ఫెడరల్ కోర్టులో కాగ్నిజెంట్ దావా దాఖలు చేసింది. వాణిజ్య రహస్యాలతోపాటు హెల్త్‌కేర్ ఇన్సూరెన్స్ సాఫ్ట్‌వేర్‌కు సంబంధించి కీలక అంశాలు బయటకు పొక్కడాన్ని కాగ్నిజెంట్ అభ్యంతరాలు వ్యక్తంచేసింది. కాగ్నిజెంట్ ఆరోపణలను ఇన్ఫోసిస్ కొట్టిపారేసింది. ఈ విషయంపై కోర్టులో తాడోపేడో తెల్చుకుంటామని కంపెనీ వర్గాలు వెల్లడించాయి.

## విక్రయదారులకు అమెజాన్ ఊరట

ముంబై, ఆగస్టు 24: విక్రయదారులకు అమెజాన్ శుభవార్తను అందించింది. వారి ఉత్పత్తులపై విధిస్తున్న ఫీజును 12 శాతానికి తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ప్రస్తుత పండుగ సీజన్‌లో మరిన్ని ఉత్పత్తులను విక్రయించేందుకు అవకాశం కల్పించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నది. తగ్గించిన ఫీజు వచ్చే నెల 9 నుంచి అమలులోకి రానున్నట్లు పేర్కొంది. సంస్థ తీసుకున్న తాజా నిర్ణయంతో ఆయా ఉత్పత్తులను బట్టి విక్రయ ఫీజును 3-12 శాతం వరకు వసూలు చేయనున్నది. దీంతో రూ.500 లోపు ధర కలిగిన ఉత్పత్తులను విక్రయించేవారికి ప్రత్యేక ప్రయోజనాలు కలుగనున్నాయని అమెజాన్ ఇండియా డైరెక్టర్ అమిత్ నందా తెలిపారు. ఈ ఫీజు తగ్గింపు పండుగ సీజన్‌కు అనుకూలంగా ఉంటున్నప్పటికీ ఇది తాత్కాలికం కాదని కంపెనీ పేర్కొంది.

# వచ్చే సమీక్షలోనే వడ్డీ కోతలు

**ఎంపీసీ సభ్యుడు జయంత్ వర్మ వెల్లడి**



న్యూఢిల్లీ, ఆగస్టు 24: ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతుండటంతో వచ్చే సమీక్షలో వడ్డీరేట్లను తగ్గించడానికి రిజర్వుబ్యాంక్‌కు వీలు పడనున్నట్లు ద్రవ్యపరపతి సమీక్ష(ఎంపీసీ) సభ్యుడు జయంత్ వర్మ వెల్లడించారు. వచ్చే సమీక్షల్లో ఆర్బీఐ అర శాతం వడ్డీరేట్లను తగ్గిస్తాది అనుకుంటున్నా అని ఒక ప్రైవేట్ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. వచ్చే ఆరు నెలల్లో సెంట్రల్ బ్యాంక్ 25 బేసిస్ పాయింట్లు తగ్గించడానికి ఓటు వేయనున్నట్లు, మిగతా పావు శాతం ద్రవ్యోల్బణం, ఇతర పరిణామాలు కూడా కీలకం కానున్నయాన్నరు. ఆహార ఉత్పత్తుల ధరలు తగ్గుముఖం పడుతుండటంతో గత కొన్ని నెలలుగా ధరల సూచీ తగ్గుతూ వస్తున్నదన్నారు. జూలై నెలకుగాను ధరల సూచీ 59 నెలల కనిష్ఠ స్థాయి 3.5 శాతానికి తగ్గిన విషయం తెలిసిందే. అంతక్రితం ఏడాది 7.4 శాతంగా ఉన్నది. అమెరికా ఫెడరల్ రిజర్వు నిర్ణయాలకు అనుగుణంగా ఆర్బీఐ నిర్ణయం తీసుకుంటున్నన్నదానిపై దేశీయ ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటాం కానీ, ఫెడ్, గ్లోబల్ నిర్ణయాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోలేమని స్పష్టంచేశారు.

### తగ్గిన ఆహార పదార్థాల ధరలు

రికార్డు స్థాయిలో దూసుకుపోయిన ఆహార పదార్థాల ధరలు ప్రస్తుతం తగ్గుముఖం పట్టాయి. దీంతో గడిచిన రెండు నెలల్లో ఆహార ద్రవ్యోల్బణం ఐదేండ్ల కనిష్ఠ స్థాయికి పడిపోయింది. దేశవ్యాప్తంగా ఆశించిన స్థాయి కంటే అధికంగా వర్షాలు కురుస్తుండటం, ఖరీఫ్ సీజన్‌లో పంటల విస్తీర్ణం పెరగడంతో ధరలు దిగువముఖం పట్టాయి. భారత వృద్ధిపై ఆందోళన వ్యక్తం చేసిన ఆర్బీఐ..ప్రస్తుతం పరిస్థితులు మారిపోయాయని, అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, యుద్ధమేఘాలు తగ్గిపోవడంతో భవిష్యత్తులో వృద్ధి ఆశాజనకంగా ఉంటుందన్నారు. గత మూడేండ్లుగా ఏడు శాతం వృద్ధిని నమోదు చేసుకుంటున్న భారత్..భవిష్యత్తులో ఇంతే స్థాయిలో ఆశించవచ్చునని వర్మ వెల్లడించారు.

### వడ్డీరేట్లు తగ్గిస్తాం: ఫెడ్ చైర్మన్ పావెల్

వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలున్నాయని అమెరికా ఫెడరల్ రిజర్వు చైర్మన్ జెరోమ్ పావెల్ సంకేతాలిచ్చారు. ఫెడరల్ రిజర్వు బ్యాంక్ ఆఫ్ కాన్సాస్ సిటీ వార్షిక సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వడ్డీరేట్లను ఎంతమేర తగ్గించాలనే విషయాన్ని ఇప్పుడే చెప్పలేమని, మున్ముందు విడుదలకానున్న స్థూల ఆర్థికాంశాలు, భవిష్యత్తు పరిణామాలు డిసైడ్ చేస్తాయన్నారు. 2022 మార్చి నుంచి 2023 జూలై వరకు వడ్డీరేట్లను 11 శాతం పెంచింది. దీంతో ఫెడ్‌ఖ వడ్డీరేటు 5.25-5.50 శాతానికి చేరుకున్నాయి.

# మారుతి నుంచి ఐదు కార్లు

**వచ్చే ఏడాదిలోగా విడుదల చేయనున్న సంస్థ**



న్యూఢిల్లీ, ఆగస్టు 24: కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ స్పీడ్ పెంచింది. ఇప్పటికే పలు మాడళ్లను దేశీయంగా విక్రయిస్తున్న సంస్థ..వచ్చే ఏడాది కాలంలో మరో ఐదు మాడళ్లను విడుదల చేయడానికి సిద్ధమైంది. ఈ కార్లు రూ.10 లక్షల లోపు ఉండవచ్చునని అంచనా. వచ్చే మూడు నుంచి నాలుగేండ్లలో ఎనిమిది సరికొత్త మాడళ్లను విడుదల చేయనున్నట్లు ప్రకటించిన సంస్థ..వచ్చే ఏడాదిలోగానే దీంట్లో సగం అందుబాటులోకి తీసుకురాబోతుండటం విశేషం. దీంతోపాటు ఉత్పత్తి, ఎగుమతులను సైతం పెంచుకోవడానికి ప్రణాళికలను వేగవంతం చేస్తున్నది. వచ్చే ఏడాదిలోగా విడుదల చేయనున్న కార్లలతో పెట్రోల్, సీఎన్‌జీ, హైబ్రిడ్ మాడళ్లు ఉన్నాయి. విడుదల చేయనున్న మాడళ్ల వివరాలు..

### సరికొత్త డిజైర్

ఈ ఏడాది పండుగ సీజన్ నాటికి నయా డిజైర్ కారును అందుబాటులోకి తీసుకురాబోతున్నది. డిజైనింగ్, ఫీచర్స్, ప్లాట్‌ఫాం, ఇంజిన్ అన్ని రకాలు నూతన స్విఫ్ట్ మాడల్‌గానే ఉండనున్నాయి. 1.2 లీటర్ పెట్రోల్ ఇంజిన్‌తో తయారుకానున్న ఈ మాడల్ అధిక మైలేజీ ఇవ్వనున్నది.

### తొలి ఈవీ కారు

వచ్చే రెండు నుంచి మూడేండ్లలో తన తొలి ఈవీ కారును దేశీయ మార్కెట్‌కు పరిచయం చేయబోతున్నది మారుతి. 3.4 మీటర్ల పొడువు కలిగిన ఈ కారు సింగిల్ చార్జింగ్‌తో 230 కిలోమీటర్ల వరకు ప్రయాణించనున్నదని అంచనా. ఈ కారు 2026-27 వరకు అందుబాటులోకి రానున్నది.

### నయా బాలెనో

నయా బాలెనో అందుబాటులోకి తీసుకురాబోతున్నది సంస్థ. 1.2 లీటర్, 3- సిలిండర్ పెట్రోల్ ఇంజిన్, హైబ్రిడ్ టెక్నాలజీతో రూపొందించిన ఈ మాడల్ లీటర్‌కు 35 కిలోమీటర్ల వరకు మైలేజీ ఇవ్వనున్నది. 2026లో ఈ మాడల్‌ను తీసుకొచ్చే ఉద్దేశంలో సంస్థ ఉన్నది.

# జియో ఐదు ప్లాన్లు

**రూ.199 నుంచి రూ.299 వరకు**

ముంబై, ఆగస్టు 24: దేశీయ టెలికం దిగ్గజం రిలయన్స్ జియో కస్టమర్లను ఆకట్టుకోవడానికి మరో కొన్ని చౌకైన ప్లాన్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇటీవల ప్లాన్ల ధరలను 30 శాతం వరకు పెంచడంతో కస్టమర్లు ఇతర నెట్‌వర్క్‌లను ఎంచుకోనుండటంతో వీరిని లక్ష్యంగా చేసుకొని ఐదు చౌకైన ప్లాన్లను ప్రవేశపెట్టింది. 18 రోజుల నుంచి 28 రోజుల కాలపరిమితితో రూ.200 ప్రారంభ చార్జీతో వీటిని తీసుకొచ్చింది. ఈ అన్నిరకాల ప్లాన్లలో అన్‌లిమిటెడ్ కాలింగ్, రోజుకు 100 ఎస్‌ఎంఎస్‌లతోపాటు జియోటీవీ, జియో సినిమా, జియో క్లౌడ్‌ను ఉచితంగా సబ్‌స్క్రైబ్ చేసుకోవచ్చును. వీటి వివరాలు..

**జియో అత్యంత చౌకైన ఐదు ప్లాన్ల వివరాలు..**

- **రూ.199 ప్లాన్**
  కాలపరిమితి 18 రోజులు
  డాటా 27 జీబీ(రోజుకు 1.5 జీబీ)
- **రూ.209 ప్లాన్ వివరాలు**
  కాలపరిమితి 22 రోజులు
  రోజుకు జీబీ డాటా చొప్పున
- **రూ.239 ప్లాన్ వివరాలు**
  కాలపరిమితి 22 రోజులు
  33 జీబీల డాటా(రోజుకు 1.5 జీబీ)
- **రూ.249 ప్లాన్ వివరాలు**
  కాలపరిమితి 28 రోజులు
  28 జీబీల డాటా(రోజుకు 1 జీబీ)
- **రూ.299 ప్లాన్ వివరాలు**
  కాలపరిమితి 28 రోజులు
  42 జీబీల డాటా(రోజుకు 1.5 జీబీ)




# దేశంలో నకిలీ నోట్ల హల్‌చల్

**ఆరేండ్లలో సుమారు రూ.15 లక్షల నోట్లు సీజ్**

హైదరాబాద్, ఆగస్టు 24 (నమస్తే తెలంగాణ): దేశంలో పెద్దనోట్లు రద్దుచేసి ఎనిమిదేండ్లు పూర్తైనప్పటికీ ఇంకా నకిలీ నోట్లు చలమణి అవుతూనే ఉన్నాయి. రిజర్వు బ్యాంకు నివేదిక ఆధారంగా కేంద్ర సర్కార్ పార్లమెంట్‌కు తాజాగా చెప్పిన సమాధానం ప్రకారం.. నకిలీ నోట్లు వినియోగం అంతకంతకు పెరిగినట్టు వెల్లడించింది. గడిచిన ఆరేండ్ల నివేదికను పరిశీలిస్తే ప్రతిఏటా రూ.2 లక్షలకుపైగా నకిలీ నోట్లు సీజ్ అవుతూనే ఉన్నాయి. 2018-19 ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా రూ.3.17 లక్షల విలువైన నకిలీ కరెన్సీని సీజ్ చేశారు. నిరుడు మాత్రం కాస్త తగ్గి రూ.2.22 లక్షలు సీజ్ చేసినట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. నల్లధనం, నకిలీ నోట్లను నిర్మూలించేందుకు ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు అప్పట్లో చెప్పారు. కానీ, నల్లధనం అటుంచి..నకిలీ నోట్లు మాత్రం ఇప్పటికీ చలామణి అవుతునూ ఉన్నాయి. మరోవైపు, నోట్ల రద్దు తర్వాత కేవలం రూ.8.50 కోట్ల విలువైన నకిలీ కరెన్సీని పట్టుకొని 39 కేసులు నమోదుచేసినట్టు జాతీయ దర్యాప్తు సంస్థ వెల్లడించింది. అయితే, 2020లో రూ.92 కోట్ల విలువైన 8,34,947 నోట్లను స్వాధీనం చేసుకున్నట్టు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో వెల్లడించింది. అంతకుముందు 2019లో రూ.25 కోట్ల విలువైన 2,87,404 నోట్ల సీజ్‌చేసింది. మరోవైపు, 2018-19లో రూ.3,17,384 విలువైన నకిలీ కరెన్సీలను సీజ్ చేసిన దర్యాప్తు సంస్థలు..ఆ తర్వాత 2019-20లో రూ.2,96,695, 2020-21లో రూ.2,08,625, 2021-22లో రూ.2,30,971, 2021-22లో రూ.2,25,759, 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.2,22,639 నకిలీ కరెన్సీని సీజ్‌చేసినట్టు తాజాగా వెల్లడించారు. నకిలీ కరెన్సీలో 1, 2, 5, 10, 20, 50, 100, 200, 500 (కొత్త, పాత సిరీస్ నోట్లు) 1000, 2000 నోట్లు ఉన్నాయి.

### నోట్లలో కొత్త భద్రతా ఫీచర్లు

నకిలీ నోట్లను తగ్గించడానికి ఎప్పటికప్పుడు కొత్త భద్రతా ఫీచర్లతో నోట్లను తయారు చేస్తున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు.


**కళ్యాణమస్తు**
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

**శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో**

రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439



| వధువు కావలెను | వరుడు కావలెను |
| --- | --- |
| ★రెడ్డి : 38 Yrs, 5.11", MS, B.Tech, SWE USA 120 K P/A గల వరుడుకు తగిన వధువు కావలెను. 9248064777 | ★రెడ్డి : 36 Yrs, 5.4", MS, USA, SWE, Govt. Job 65,000 P/A, గల వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777 |
| ★రెడ్డి: 43 Yrs, 5'4' M.Tech, SWE, HYD, 30 L P/A గల వరుడుకు తగిన వధువు కావలెను. 7207930999 | ★రెడ్డి:30 Yrs, 5.5", B.Tech, Central Govt.Job Chennai, 50,000 P/M గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999 |
| ★రెడ్డి : 34Yrs, 5.11", MBA (IIT), SWE, 37L P/A, గల వరుడుకు తగిన వధువు కావలెను. 9010051444 | ★రెడ్డి: 34 Yrs, 5.3", B.Tech, SWE, HYD, 34 L P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9010051444 |
| ★కమ్మ: 32Yrs, 5.11", MS, USA, SWE 110K P/A, గల వరుడుకు తగిన వధువు కావలెను. 9246960888 | ★కమ్మ: 36 Yrs, 5.3", MBA, Pvt. Job, 30,000 P/M, గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888 |
| ★కాపు: 41Yrs, 5.11", B.Tech, SWE, HYD, 20L P/A, గల వరుడుకు తగిన వధువు కావలెను. 9701960229 | ★కాపు: 34 Yrs, 5ft", B.Tech, Pvt. Job, Hyderabad, గల వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229 |
| ★మున్నూరుకాపు: 36Yrs, 5.10", B.E (Bitspilani) MBA (IIM), SWE, 2L P/M, గల వరుడుకు తగిన వధువు కావలెను. 9030315599 | ★మున్నూరుకాపు: 39 Yrs, 5ft, MBA, SWE, 10.5L P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599 |
| ★క్షత్రియ: 31Yrs, 5.9", B.Tech SWE 10L P/A, ప్రాపర్టీ 20 Cr గల వరుడుకు తగిన వధువు కావలెను. 9010051444 | ★ముదిరాజ్: 30 Yrs, 5'7", B.Tech. Pvt. Job, 30,000/- P/M గల వధువుకి తగిన వరుడు కావలెను. 9010051444 |
| ★గౌడ్స్: 40Yrs, 5.8", MBA, Pvt., Job, 17,000 P/M, గల వరుడుకు తగిన వధువు కావలెను. 9701960229 | ★యాదవ: 30 Yrs, 5'5", MBBS, MD, Doctor Well Settled Family గల వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229 |
| ★పద్మశాలి: 36Yrs, 5.11", B.Tech SWE 33L P/A, గల వరుడుకు తగిన వధువు కావలెను. 7207930999 | ★కుల పట్టింపు లేదు: గౌడ్: 29 Yrs, 5'3", M.Tech, SWE, L P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999 |
| ★మాదిగ: 34Yrs, 5.8", M.Tech SWE, HYD 24L P/A, గల వరుడుకు తగిన వధువు కావలెను. 9248064777 | ★కుల పట్టింపు లేదు: 29 Yrs, 5'3", Govt. Job, Hyderabad 25,000/- P/M గల వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777 |

**వరుడు కావలెను**
★ఆర్య వైశ్య: 21y&22y&24y&27y&29y&31y&33y & 34y&35y&37y&38y&39y&40y&42y&43y&46y& 48y&49y&51y&52y&54y&56y&58y&59y/జి. సుప్రజా గుప్తా "మా సేవ" (Since1998):PH/WA:9291503949.

4 లైన్ల ప్రకటనకు 500/- ( + GST అదనం) ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857

**హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ**
హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ తేది: 01.09.2024 ఆదివారం రోజున ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదికను ఉదయం 9.00 గంటలకు వైశ్య హాస్టల్ కాచిగూడ యందు నిర్వహించుచున్నది.
వివరాలకు సంప్రదించండి:
9849910303
9246547563


అంతర్-జాతీయం

# కేంద్రంపై మళ్లీ పోరుబాట

- నవంబర్ 26న అన్నదాతలు, కార్మికుల దేశవ్యాప్త ఆందోళన
- భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను ప్రకటించిన ఎస్కేఎం, సీటీయూ




న్యూఢిల్లీ, ఆగస్టు 24: కేంద్రంలోని మోదీ సర్కార్‌పై రైతు, కార్మిక సంఘాలు మరోసారి పోరుబాట పట్టాయి. హక్కులు, డిమాండ్ల సాధన కోసం రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజైన నవంబర్ 26న దేశవ్యాప్త ఆందోళనలు చేపట్టనున్నట్టు సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్కేఎం), కేంద్ర కార్మిక సంఘాలు(సీటీయూ) శుక్రవారం ప్రకటించాయి. బ్యాంకింగ్ రంగాన్ని ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్రం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా బ్యాంకు యూనియన్ల ఉమ్మడి వేదిక ఈనెల 28న చేపట్టిన సమ్మెకు మద్దతిస్తున్నట్టు తెలిపాయి. లేబర్ కోడ్‌ల ఆమోదాన్ని నిరసిస్తూ కార్మిక సంఘాలు సెప్టెంబర్ 28న తలబెట్టిన 'బ్లాక్ డే' నిరసన కార్యక్రమంలో పాల్గొంటామని ఎస్కేఎం నేతలు పేర్కొన్నారు. సంయుక్త సమావేశంలో పలు అంశాలపై చర్చించిన రైతు, కార్మిక సంఘాల నేతలు ఈ మేరకు భవిష్యత్తు ఉద్యమ కార్యచరణను ప్రకటించారు. కేంద్రంలోని ఎన్డీయే సర్కార్ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల ప్రభుత్వమని విమర్శించారు. పంటలకు ఎంఎస్పీతో సహా రైతుల ఇతర డిమాండ్లను కేంద్రం నిర్లక్ష్యం చేస్తున్నదని, ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అది ప్రస్ఫుటం అయిందని పేర్కొన్నారు. నిరుద్యోగం, వ్యవసాయ రంగ సంక్షోభం తదితర సమస్యలు బడ్జెట్‌లో పట్టించుకోలేదని ఎస్కేఎం, సీటీయూ ఆగ్రహం వ్యక్తం చేశాయి. త్వరలో నాలుగు రాష్ర్టాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న తరుణంలో ఆయా రాష్ర్టాల్లో బీజేపీ, దాని మిత్రపక్ష పార్టీలను ఓడించేందుకు క్షేత్రస్థాయిలో పనిచేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకొన్నారు. అదేవిధంగా దేశంలో మహిళలపై పెరుగుతున్న హింస, నేరాల ఘటనలను ఖండించిన నేతలు.. పౌరులందరి భద్రతకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈసారి మిత్రపక్షాల మద్దతుతో కేంద్రంలో ప్రభుత్వాన్ని నెట్టుకొస్తున్న బీజేపీకి.. రైతు, కార్మిక సంఘాల ఉమ్మడి ఆందోళనలు ఇబ్బందికరంగా మారే అవకాశం ఉన్నదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# మహారాష్ట్రలో కూలిన హెలికాప్టర్

- హైదరాబాద్‌కు వస్తుండగా ప్రమాదం
- పైలట్, ముగ్గురు ప్రయాణికులకు గాయాలు



పుణె, ఆగస్టు 24: మహారాష్ట్రలో శనివారం ఓ ప్రైవేటు హెలికాప్టర్ కుప్పకూలింది. ముంబై నుంచి హైదరాబాద్ వస్తున్న క్రమంలో పుణె జిల్లా ముల్షి తహశీల్ పరిధిలోని కొంద్వాల్ గ్రామ సమీపంలో అదుపుతప్పి కూలిపోయిందని అధికారులు వెల్లడించారు. పైలట్ సహా మరో ముగ్గురు ప్రయాణికులు ప్రాణాలతో బయటపడ్డారు. తీవ్ర గాయాలైన పైలట్‌ను పౌద్ దవాఖానకు తరలించారు. మిగతా ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయని ఓ అధికారి తెలిపారు. డీజీసీఏ బృందం ఘటనాస్థలికి చేరుకొని ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించింది. హెలికాప్టర్ కూలిన ఏరియాలో శుక్రవారం రాత్రి నుంచి భారీ వర్షాలు పడుతున్నాయని, ప్రతికూల వాతావరణం కారణంగానే ఈ ఘటన చోటుచేసుకొని ఉండొచ్చని పౌద్ పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ మనోజ్ యాదవ్ పేర్కొన్నారు. హెలికాప్టర్ గ్లోబల్ వెక్ట్రా ఏవియేషన్ కంపెనీకి చెందినదని తెలిపారు. ముంబై నుంచి బయలుదేరే సమయంలో వాతావరణం బాగానే ఉన్నదని, అయితే పౌద్ ఏరియాకు వచ్చే సరికి ప్రతికూల వాతావరణం ఎదురైందని తెలిపారు. దీంతో హెలికాప్టర్‌ను ల్యాండ్ చేసేందుకు పైలట్ ప్రయత్నించగా, సాధ్యం కాక ఒక చెట్టును ఢీకొని నేల కూలిందని వివరించారు.

# రుమీ ప్రయోగం సక్సెస్

**పునర్వినియోగ రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించిన 'స్పేస్ జోన్ ఇండియా'**

చెన్నై, ఆగస్టు 24: భారత్‌లో తొలి పునర్వినియోగ హైబ్రిడ్ రాకెట్ 'రుమీ-2024'ను తమిళనాడు స్టార్టప్ కంపెనీ 'స్పేస్ జోన్ ఇండియా' శనివారం ప్రయోగించింది. రాకెట్ 80 కిలోల బరువు, 3.5 మీటర్ల పొడవు ఉంటుంది. ప్రపంచంలో హైడ్రాలిక్ మొబైల్ కంటెయినర్ లాంచ్‌ప్యాడ్ నుంచి ప్రయోగించిన తొలి హైబ్రిడ్ రాకెట్ ఇదేనని స్పేస్ జోన్ ఇండియా సీఈవో ఆనంద్ చెప్పారు. కిలో కంటే తక్కువ బరువున్న మూడు క్యూబ్ ఉపగ్రహాలతోపాటు 50 పికో ఉపగ్రహాలను భూ ఉప కక్ష్యలోకి ప్రవేశపెట్టినట్టు తెలిపారు. వాతావరణ పరిస్థితులతోపాటు కాస్మిక్ రేడియేషన్, యూవీ రేడియేషన్, గాలి నాణ్యత తదితర అంశాల వివరాలను క్యూబ్ ఉపగ్రహాలు సేకరిస్తాయని, నింగిలో కంపన స్థాయిలతోపాటు ఓజోన్ పొర స్థితిగతులను పికో ఉపగ్రహాలు గుర్తిస్తాయని వివరించారు. ఉపగ్రహాలను జారవిడిచిన తర్వాత పారాచ్యూట్ సాయంతో 'రుమీ' సముద్రంలో పడిపోయిందని తెలిపారు.

# మరో ఆరు నెలలు అంతరిక్షంలోనే

- సునీత, విల్ మోర్ వచ్చేది ఫిబ్రవరిలోనే!
- జూన్ 5న అంతరిక్ష కేంద్రానికి వ్యోమగాములు
- వీరు వెళ్లిన వ్యోమనౌకలో సాంకేతిక సమస్యలు
- 8 రోజుల మిషన్‌కు వెళ్లి 8 నెలలు అక్కడే!



వాషింగ్టన్, ఆగస్టు 24: భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ భూమిపైకి తిరిగి వచ్చేందుకు మరో ఆరు నెలలు పట్టనుంది. ఈ మేరకు శనివారం నాసా కీలక ప్రకటన చేసింది. సునీతా విలియమ్స్‌తో పాటు మరో వ్యోమగామి బారీ విల్‌మోర్‌ను ఫిబ్రవరిలో తీసుకువస్తామని, అప్పటివరకు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోనే వీరు ఉంటారని నాసా ప్రకటించింది. వీరు వెళ్లిన బోయింగ్ స్టార్‌లైనర్ వ్యోమనౌకలో సాంకేతిక సమస్యలు వచ్చినందున, దీంట్లో తిరుగు ప్రయాణం ప్రమాదకరమని నాసా నిర్ధారించింది. ఈ నేపథ్యంలో వ్యోమగాములు లేకుండా ఆటోపైలట్ పద్ధతిలో దీనిని తిరిగి భూమి మీదకు తీసుకురావాలని నిర్ణయించింది. కాగా, ఎనిమిది రోజులు మిషన్‌లో భాగంగా సునీత, విల్‌మోర్ జూన్ 5న బయలుదేరారు. వీరు వెళ్లేటప్పుడే వ్యోమనౌకలో హీలియం లీక్ కావడంతో ప్రోపల్షన్ వ్యవస్థలో లోపాలు, వాల్వ్‌లో సమస్యలు వచ్చాయి. ఎలాగోలా జూన్ 6న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి సురక్షితంగా చేరుకున్నారు.

### ఏమిటీ మిషన్?

భూమి నుంచి ఐఎస్ఎస్‌కి మనుషులను తీసుకెళ్లి, తీసుకురావడం కోసం బోయింగ్ కంపెనీ స్టార్‌లైనర్ అనే వ్యోమనౌకను తయారుచేసింది. దీని ద్వారా అంతరిక్ష కేంద్రానికి వాణిజ్య ప్రయాణాలు చేపట్టాలనేది బోయింగ్ సంస్థ లక్ష్యం. ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్‌తో కలిసి అంతరిక్ష కేంద్రానికి వెళ్లే, తిరిగి వచ్చే వ్యోమగాములకు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని బోయింగ్ అనుకుంటున్నది. స్టార్‌లైనర్‌కు ఈ సామర్థ్యాలు ఉన్నాయని ప్రదర్శించేందుకు సునీతా, విల్‌మోర్‌ను అంతరిక్ష కేంద్రానికి పంపించింది. ఇప్పుడు వ్యోమనౌకలో సాంకేతిక సమస్యలతో బోయింగ్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది.





**సుదర్శన్** 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం | SVC శివశక్తి ఎ/సి - కాప్రా | SVC శ్రీలక్ష్మి & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి | SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ | తారకరామ - కాచిగూడ
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | Cinépolis సుధ - శాలిబండ | ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ | ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | INOX ఎం.పి.మాల్ - కాచిగూడ | GPR జిపిఆర్ - కూకట్‌పల్లి
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి | INOX సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ | ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా
PVR గలేరియా - పంజాగుట్ట | INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | INOX PRISM మాల్ - గచ్చిబౌలి | AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
PVR పివిఆర్ - మూసారంబాగ్ | మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి | మిరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ | విజయలక్ష్మి - ఎల్‌బినగర్
PVR ఐకాన్ - హైటెక్ సిటీ | మిరజ్ సినిమాస్ - చందానగర్ | TIVOLI టివోలి - సికింద్రాబాద్
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ | లక్ష్మీనరసింహ - మియాపూర్ | సినీమార్ట్ - ఆర్.సి.పురం
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి | AMR ఎఎంఆర్ - మౌలాలి | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి | MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ | ASIAN షా కాంప్లెక్స్ - చింతల్
Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ | జెపి ఎ/సి - చందానగర్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ | MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి |
వెంకటరమణపద్మావతి - కాచిగూడ | గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | BR హైటెక్ - మాదాపూర్
ఏషియన్ లక్ష్మీ కళ - మూసాపేట్ | జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం | సూపర్ ఎ/సి - బాలాపూర్
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ | శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ | VLS శ్రీదేవి - చిలకలగూడ
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి | నర్తకి 70 ఎ/సి - అల్వాల్ | ముక్తా 35 ఎ/సి - అబిడ్స్
మల్లికార్జున ఎ/సి - కూకట్‌పల్లి | ముక్తాసెన్సేషన్ - ఖైరతాబాద్ | సాయిపూజ - సూరారం
కోణార్క్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ | శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | సుష్మ ఎ/సి - వనస్థలిపురం | స్వప్న ఎ/సి - కాటేదాన్
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | వైజయంతి ఎ/సి - నాచారం | సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ | సాయిరంగ - మియాపూర్ | గణేష్ ఎ/సి - శంషాబాద్
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల | అలంకార్ - లంగర్‌హౌస్ | ముకుంద్ ఎ/సి - మేడ్చల్
విజేత 70 ఎ/సి - బోరబండ | మరియు మీ అభిమాన థియేటర్లలో

